# ఔరా భారతా!

## శతముఖ భారతావని



నవీన్ కుమార్ నామా

# ఔరా భారతా!!

1*
పసిబాలుని ముచ్చటపడి కన్నయ్యగా చేస్తారు
రసిక కామ పురుషులను కృష్ణుడితో పోల్చేరు
దివ్యజ్ఞాన గీతామృత జగద్గురువుగా మరిచారు
చోరునిగా గోపికలకు నాధుడిగా గాంచెదరు, **ఔరా భారతా!!**

2
పుణ్యక్షేత్రం పుణ్యస్నానం, పుష్పం పత్రం తోయం ఫలం
దీపం ధూపం తీర్థప్రసాదం, మంత్రం స్తోత్రం పారాయణం
ప్రదక్షిణం లంచం దర్శనభాగ్యం, ప్రతిమల్లోనే వెతికేము దైవము
ప్రతి హృదయంలో తానున్నాడని ఎరుగము, **ఔరా భారతా!!**

3
వివాదాలు విద్వేషాలే బ్రేకింగ్ న్యూసు
వాస్తవాలకు జాతి ప్రగతికి లేదే ప్లేసు
సినీతారల పాటల విడుదలకు లక్షల వ్యూసు
నవజీవన మార్గదర్శకులకు వందలే ఫ్యాన్సు! **ఔరా భారతా!!**

4*
ప్రజలు ఎన్నిన స్వామ్యం మన ప్రజాస్వామ్యం , దశాబ్దాలు గడిచినా
కులమత ప్రాంత అవినీతి తాయిలాల భాగోతమే ప్రజలకు ప్రమాణం
చిన్నా పెద్దా లేదందరిదీ యొకెనీతి, ఎవడి స్థాయికి తగ్గవాని యవినీతి
ప్రజలె మారని వేళ దేశమెట్లు మారున్ ప్రజలె దేశము కాదా, **ఔరా భారతా!!**

5

కేవలమొక్క రూపాయికే కిలో బియ్యం ఇస్తారు
ఉత్తీర్ణత చెందకున్నా ఫీజులు తిరిగిస్తారు
ఓట్లకొరకు ఉద్యోగుల జీతాల్ పెంచేస్తారు
డబ్బులు లేకున్నా హబ్బులూ హామీలెట్లిత్తురో, **ఔరా భారతా!!**

6

కట్టెలు కొట్టుటబోయి నిప్పుని పెట్టెలో దాచాం
అన్నం పెట్టే మట్టిని యంగడి సరుకుగా మార్చాం
జీవి పుట్టిన జలముకై జగడాలు, రోదసిలో యుపగ్రహ వాటాలు
ప్రాణవాయు కేంద్రాలకు రోజులొచ్చాయిరా, **ఔరా భారతా!!**

7

కాషాయం ఖరీదైపోయింది
హరిణము కవలించి వేస్తోంది
ఆకుపచ్చ చిచ్చు రేపుతోంది
ధర్మచక్రం మొరాయిస్తోంది, **ఔరా భారతా!!**

8*

గంగను మలినము చేసి సీసాలలో బంధించి
పృథ్వి గర్భము చీల్చి వంటకు మంట తెచ్చి
ప్రాణవాయువు పీల్చి వాయు ప్రాణము తీసి
ప్రకృతి సర్వముదోచి యేమి తిరిగిస్తిమిరా, **ఔరా భారతా!!**

9

తల్లిని పూజింతుము తోబుట్టువును గౌరవింతుము
ఆలిని ఆదరింతుము బిడ్డను ప్రేమింతుము
భరతమాతను మాతృభాషను స్త్రీమూర్తిగా కొల్తుముగానీ
కామాగ్నికి యాహుతైన స్త్రీలలో పైవారు కనబడలేదా, **ఔరా భారతా!!**

10

పంచెకట్టులోని హాయి గొట్టాలుదెల్పునా
చీరకట్టుకన్న స్త్రీకి సింగారమున్నదా
కట్టుబొట్టులోని శాస్త్రీయత దెల్వరే, పాశ్చాత్య
మోజులో యపచారములాయె నాచారముల్, **ఔరా భారతా!!**

11

వ్యాకరణము వేదాంతము సరే వేమన పద్యమెరుంగడు
మార్కుల పరుగులేగాని మౌలిక విషయమెరుంగడు
సంస్కారం మాకెందులకని సంపాదనకు పెట్టుబడిగ నేర్చిన విద్య
బ్రతుకుతెరువుకేగాని బ్రతుకు నేర్పదనెరుంగరే, **ఔరా భారతా!!**

12*

అనుకరణకేగాని యనుసరణకు నోచుకోని రామాయణము
వస్త్రాపహరణకు మారుపేరుగ మారిన భారత భాగవతములు
ముక్తి మార్గం చూపే గీత మరణానంతరమే వినబడు వైనము
మన పురాణేతిహాసములు మనకే రుచించవా? **ఔరా భారతా!!**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aura+Bharata**

* * *